# ఆల్ యూనియన్స్ & అసోసియేషన్స్ ఆఫ్ బి ఎస్ ఎన్ ఎల్ ,

## ________________ జిల్లా.

## ప్రజా ప్రయోజనాల కోసం బిఎస్ఎన్ఎల్ ను కాపాడుకుందాం

2002 లో బి ఎస్ ఎన్ ఎల్ మొబైల్ సర్వీసులు ప్రారంభించినందునే టెలికాం సేవల రేట్లు తగ్గాయి.

ప్రకృతి వైపరీత్యాలలో కూడా సేవలందించేది బి ఎస్ ఎన్ ఎల్ మాత్రమే.

ఇంటర్నెట్ సేవలు దేశ వ్యాపితముగా విస్తరించటానికి కారణం బిఎస్ఎన్ఎల్ ల్యాండ్ లైన్లే.

జాతీయ భద్రత ప్రయోజనాల రీత్యా, సమాచార భద్రత రీత్యా మరియు అంతర్జాతీయ ప్రాధాన్యత గల అంశాలలో ప్రభుత్వము జోక్యము చేసుకునే సామర్ధ్యాన్ని పెంపొందించెందుకు బిఎస్ఎన్ఎల్ అవసరమని ప్రభుత్వము జాతీయ టెలికాం పాలసీ 2012 లో ప్రకటించింది.

బిఎస్ఎన్ఎల్ ను ప్రాధాన్యత గల ప్రభుత్వ రంగ సంస్థగా 14 వ ఫైనాన్సు కమిషన్ ప్రకటించింది.

కానీ కాంగ్రెస్ లేదా బిజెపి కేంద్ర ప్రభుత్వాలు బిఎస్ఎన్ఎల్ ను నష్టాల పాలు చేస్తూ ప్రయివేటు టెలికాం కంపెనీలకు అనుచిత రాయితీలిచ్చి ప్రోత్సహించాయి.

- గిట్టుబాటు కానప్పటికి గ్రామీణ ప్రాంతాలలో ఇస్తున్న ల్యాండ్ లైన్ సేవలకు పూర్తి పరిహారం ఇస్తామన్న హామీని ఉల్లంఘించి ఈ పరిహారం తగ్గిస్తూ చివరికి అసలు లేకుండా చేసింది.
- మొబైల్ సేవల విస్తరణకి అవసరమయిన ఎక్విప్మెంటు ను కొననియకుండా సంవత్సరాల తరబడి ఆపు జేసినందున మొబైల్ సేవల మార్కెట్ లో వెనకబడింది.
- వాజపాయి గారి హయాములో ప్రయివేటు కంపెనీలు భారీ స్థాయిలో చెల్లించాల్సిన లైసెన్సు ఫీజును తగ్గించి రెవెన్యూ షేరింగ్ విధానానికి మార్చినందున ప్రభుత్వ ఖజానాకి రు. 43000 కోట్లు నష్టం వచ్చింది.
- యు పి ఏ హయాములో 2 జి కుంభకోణం మనకి తెలిసిందే.
- రిలయన్స్ జియో 2 కోట్ల విలువగల ఒక కంపెనితో 12 వేల కోట్ల విలువగల 4 జి స్పెక్ట్రమ్ ను కొనిపించి వెంటనే తాను ఆ కంపెనీని స్వాధీనం చేసుకుని అక్రమ పద్ధతిలో 4 జి స్పెక్ట్రమ్ సంపాదించింది.
- రిలయన్స్ జియో కి బ్రాడ్ బ్యాండ్ ఇంటర్నెట్ లైసెన్సుకు మాత్రమే వున్నది అర్హత వున్నది. కానీ ప్రభుత్వ మద్దతు తో ఇంటర్నెట్ సర్వీసులతో పాటు వాయిస్ కాల్సు కు కూడా లైసెన్సు సాధించింది.
- రిలయన్స్ జియోకి మొత్తం వినియోగదారులలో30 శాతం రాబట్టుకునేంత వరకు వినాశకర ధరల విధానం (అతి తక్కువకి సేవలు అందించటం) అమలుచేయవచ్చునని టెలికాం రెగ్యులేటరీ అధారిటీ ఆఫ్ ఇండియా ఒక రూలింగ్ ఇచ్చి తద్వారా ఇతర టెలికాం కంపెనీలను దెబ్బ తీసేందుకు సహకరించింది.

- దీని వలన వోడాఫిన్ ఐడియా నష్టాలలో వున్నది.ఎయిటెల్ లాభాలు బాగా తగ్గాయి. బి ఎస్ ఎన్ ఎల్ కు నష్టాలు రెట్టింపయ్యాయి. కానీ మోడి ప్రభుత్వము ప్రయివేటు టెలికాం కంపెనీలు పది సాంవత్సరీక వాయిదాలలో చెల్లించాల్సిన స్పెక్ట్రమ్ చార్జీలను 16 సాంవత్సరీక వాయిదాలకు పెంచింది. ఇంకా ఏమేమి రాయితీలివ్వాలో పరిశీలిస్తున్నది.
- 4 జి స్పెక్ట్రమ్ కు చెల్లించాల్సిన మొత్తం లో సగం బి ఎస్ ఎన్ ఎల్ లో తాను పెట్టిన పెట్టుబడిగా చూపించి మిగతాది వాయిదాలలో చెల్లించే విధముగా కేటాయించాలని బి ఎస్ ఎన్ ఎల్ మేనేజిమెంటు కోరినా ఇంత వరకు అంగీకరించ లేదు.
- బి ఎస్ ఎన్ ఎల్ కు దేశ వ్యాపితముగా వున్న ఖాళీ స్థలాలను వినియోగించి ఆదాయం సంపాదించేందుకు మేనేజిమెంటు ప్రతిపాదించిన "ల్యాండ్ మేనేజిమెంటు పాలసీ" ని ఆమోదించటం లేదు. పైగా ఇచ్చిన హామీ ప్రకారం ఈ ఆస్తులన్నింటిని డి ఓ టి నుండి బి ఎస్ ఎన్ ఎల్ కు బదలాయించే కార్యక్రమాన్ని అమలు చేయటం లేదు.
- కార్పొరేట్సు ఎగగొట్టిన అప్పులను రద్దు చేసిన ప్రభుత్వము తన హామీతో బిఎస్ఎన్ఎల్ కు అవసరమయిన రుణసహాయం అందించేందుకు నిరాకరిస్తున్నది.

ఈ విధముగా ప్రభుత్వము బి ఎస్ ఎన్ ఎల్ కు ఉద్దేశ పూర్వకముగా నష్టాలు కలిగించి ఆ పేరుతో ఉద్యోగులకు 1.1.2017 నుండి అమలు చేయాల్సిన వేతన సవరణ ను, పెన్షన్ సవరణ ను మరియు ఉద్యోగుల న్యాయబద్ధమయిన డిమాండ్స్ ను తిరస్కరిస్తున్నది. సంస్థని ముక్కలు చేసి ప్రయివేటు పరం చేసే ప్రయత్నం లో వున్నది.

బి ఎస్ ఎన్ ఎల్ ఒక బలమయిన ప్రభుత్వ రంగా సంస్థగా లేకుంటే 30 శాతం మార్కెట్ సాధించిన తరువాత రిలయన్స్ జియో, వోడాఫోన్ ఐడియా మరియు ఎయిర్టెల్ లు కుమ్మక్కై టెలికాం సేవల రేట్లు భారీగా పెంచుతాయి. జాతీయ భద్రత మరియు సమాచార భద్రత ప్రయోజనాలకు వెనుక బడిన ప్రాంతాల అభివృద్ధికి ముప్పు వాటిల్లుతుంది.

ఈ పరిస్థితిలో బి ఎస్ ఎన్ ఎల్ 4 జి పరిరక్షణ మరియు అభివృద్ధి కోసం తాము సమర్పించిన డిమాండ్స్ ను ఆమోదించాలని, వేతన సవరణ, పెన్షన్ సవరణ తదితర డిమాండ్స్ ను ఆమోదించాల్ని కోరుతూ ఉద్యోగుల, అధికారుల సంఘాలన్నీ స్వమైక్యముగా ఈ నెల 18 నుండి 20 వరకు 3 రోజులు సమ్మె చేయాలని నిర్ణయించి. ఈ సమ్మెని బలపరచాలని, బి ఎస్ ఎన్ ఎల్ ను కాపాడేందుకు తోడ్పడాలని అన్నీ వర్గాల ప్రజలకు మరియు అన్నీ రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నాము.

ఆల్ యూనియన్స్ అండ్ అసోసియేషన్స్ ఆఫ్ బి ఎస్ ఎన్ ఎల్,

__________________జిల్లా